శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎంపీలకు చంద్రబాబు అభినందనలు



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపిలతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నెల్లూరు ఎంపిగా ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన వారికి చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు, గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, విశాఖ ఎంపి భరత్, విజయవాడ ఎంపి కేసినేని శివనాథ్, ఇతర ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## కన్నుల పండుగగా శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి తెప్పోత్సవం



**బుచ్చి జూన్ 6 ప్రభాతవార్త** శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి పెన్నానదిలో కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి అమ్మవార్లు హంసవాహన అలంకారంలో ఉన్న తెప్పలో పినాకిని నదిలో విహారించారు. తెప్పోత్సవం సమయంలో పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా మా రంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, మౌనిజమ్మ,హైదరాబాద్, పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, లక్ష్మీకాంతమ్మ, పచ్చిపాల వెంకురెడ్డి, ప్రమీలమ్మ వ్యవహారించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి ,ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున ప్రజలు పెన్నానది వారదిపై నుండి తెప్పోత్సవాన్ని వీక్షించారు.

## వేమిరెడ్డి దంపతులను అభినందించినముఖ్యమంత్రి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ అధినేత నా రా చంద్రబాబు నాయుడు , టీ డీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును గురు వారం ఉండవల్లిలోని ఆయన ని వాసంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు కలిసి మర్యాద పూర్వకంగా భేటీ అయిపుష్ప గుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ , కోవూరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందిన వేమిరెడ్డి దంపతులను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ , తదితరులు ఉన్నారు.

## ప్రణాళికతో నగర అభివృద్ధి



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** విశేష ఆధరణతో తిరుగులేని విజయాన్ని అందించిన నెల్లూరు నగర ప్రజల రుణాన్ని తీర్చుకునేందుకు ఓ ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లేందుకు సంసిద్ధమైనట్లు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేసారు. నెల్లూరు గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం సాయంత్రం రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర టిడిపి అధ్యక్షులు మామిడాలు మధు, రాష్ట్ర టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, నారాయణ విద్యా సంస్థ జీఎం విజయభాస్కర్ రెడ్డి, తదితర ముఖ్యనేతల ఆధ్వర్యంలో యూత్ టీమ్, మహిళా టీమ్, టిడిపి శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. యూత్ టీమ్, మహిళా టీమ్, టిడిపి ముఖ్య నేతలకు డాక్టర్ పొంగూరు నారాయణ దిశానిర్దేశం చేశారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన నెల్లూరు నగర ప్రజలు మరచిపోలేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మేలు చేయాలని ప్రణాళికలు చేశారు.

## జిల్లాలో ముగిసిన ఎన్నికల కోడ్

**అందరి సహకారంతో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి**
**అధికారులు,సిబ్బంది,ప్రజలకు రాజకీయపార్టీల ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు**
**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హరినారాయణన్**



**నెల్లూరు అర్బన్,జూన్6,ప్రభాతవార్త** 2024సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో తుది ఘట్టమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగియడంతో గురువారం సాయంత్రం జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిసినట్లు ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు.ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన రిటర్నింగ్ అధికారుల కు,ప్రజ లు,అదికారులు,సిబ్బంది రాజకీయపార్టీల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ కలెక్టర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు మార్చి 16న జిల్లాలో అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ గురువారం ముగిసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.నెల్లూరు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్‌లో జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వివిధ బృందాలను నియమించి ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించినట్లు ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించినట్లు కలెక్టర్ చెప్పారు.మే 13సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా పూర్తికాగా,జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినట్లు కలెక్టర్ చెప్పారు.ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా,శాంతిభద్రతలకు భంగ వాటిల్లకుండా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు కాపాడిన పోలీస్ శాఖకు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు చెప్పారు.ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి కౌంటింగ్ ముగిసే వరకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సిబ్బందికి శిక్షణ,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,ఓటరుజాబితా తయారీ,ఓటర స్లిప్పులపంపిణీ,పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులకల్పన,ఓటు ఆవశ్య కత,వినియోగంపై అవగాహన కార్యక్రమాలు,వృద్ధులు,దివ్యాంగులకు ఇంటివద్ద ఓటు వినియోగం,పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వినియోగం మొదలైన అన్ని ఎన్నికల ప్రక్రియలను ఎటువంటి లోటుపాట్లులేకుండా పక్కా కార్యచం^ణతో జిల్లా యంత్రాంగం పూర్తి చేసినట్లు చెప్పారు.అధికారులు,సిబ్బంది,ప్రజలు,రాజకీయ పార్టీల ప్రతిని ధుల సహకారంతో 2024సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో పెద్దఎత్తున ఓట్లు వేసి ఎన్నికల పర్వం దేశానికి గర్వం అనే నినాదాన్ని నిజం చేస్తూ ప్రజాస్వామ్య గౌరవాన్ని ఇనుమడింపజేసిన జిల్లా ప్రజానీకానికి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు,జిల్లా యంత్రాంగం,రాజకీయపార్టీల ప్రతినిధులు అందించిన సహకారానికి కలెక్టర్ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## కళ్యాణం... కమనీయం... కామాక్షితాయి కళ్యాణ వైభోగం





**బుచ్చి జూన్ 6 ప్రభాతవార్త** ముత్యాల తలంబ్రాలు..... మంగళవాయిద్యాల నడుమ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణానికి ముందు స్వామి అమ్మవార్ల ఎదురుకోల ఉత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉభయకర్తలు, ఆలయ అధికారులు గంధం చల్లుకున్నారు. అనంతరం అమ్మవారి కల్యాణం వేదమంత్రోచ్ఛరణ నడుమ అర్చకులు నిర్వహిం చారు.స్వామి అమ్మవార్ల కంకణధారణ ,బాసికం కట్టడం,జిలకర బెల్లం, మాంగల్యదారణ, ముత్యాల తలంబ్రాలు పోయడం, ఆదిదంపతులు నవవధువరులుగా కళ్యాణ వేదికపైన చూసిన భక్త జన సందోహం పరవశించి పోయారు. హర.. .హర... మహాదేవ అంటు భక్తి పారవశ్యంతో కీర్తించారు. ఆదిదంపతుల కల్యాణం గురించి పుల్లాభట్ల వెంకేటేశ్వర్లు వ్యాఖ్యానం విని భక్తులు పరవశించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వల్లూరు రవీంద్రకుమార్‌రెడ్డి, సంధ్య(కామాక్షమ్మ), వ్యవహారించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సూరా ప్రతిమ,సూరా శ్రీనివాసులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, పుట్టా లక్ష్మీకాంతమ్మ స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఏసి జంజనం శ్రీనివాసులు, ఆలయ ఇఒ విరుపార్ఝుల గిరికృష్ణా, పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ తిరువాయిపాటి నందకుమార్, పలువురు పాల్గొన్నారు.సిఐ హైమారావు కల్యాణం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# అన్ని తానై వ్యవహరించిన కలెక్టర్ ది గ్రేట్

**పటిష్టంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహణ**
**పక్కాగా కౌంటింగ్‌కు ఏర్పాట్లు**
**ఏర్పాట్లలో నో కాంప్రమైజ్ కీలకంగా**
**వ్యవహరించిన**
**జిల్లా ఎన్నికల అధికారి**
**కలెక్టర్ ఎం.హరినారాయణన్**



**నెల్లూరు అర్బన్,జూన్6,ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలోని నెల్లూరు పార్లమెంట్ స్థానానికి జిల్లాలోని సిటీ,నెల్లూరు రూరల్, సర్వే పల్లి, కోవూరు,ఆత్మకూరు,ఉదయగిరి,కావలి,కందుకూరు అసెంబ్లీ స్థానానికి ఎన్నికల నిర్వహించడం అంత ఆశమాషి కాదు.మార్చి 16న ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ఖ విడుదల కాగా అప్పటి నుండే జిల్లాలో ఎన్నికల కోడల్ అమల్లోకి రావడం జరి గింది.ఇక నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఏప్రిల్ 18న మొదలైన 25వ తేదీ వరకు కొనసాగింది నామినేషన్ పరిశీలన అదే నెల 26న జరిగగా ఉపసంహరణకు ఏప్రిల్ 29వతేదీ గడువు ఇవ్వడం జరిగింది.అదేరోజు సాయంత్రం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే.పోలింగ్‌ప్రక్రియ ఎక్కడ ఎటువంటి గొడవలులేకుండా రీపోలింగ్ అన్న మాటే లేకుండా కౌంటింగ్‌లో ఎటువంటి వాగ్వేదాలు రీకౌంటింగ్ అనే మాటే వినపడలేదు.జిల్లా వ్యాప్తంగా ఒక పార్లమెంట్ 8అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి ఏప్రిల్ 13లో జరిగిన పోలింగ్ జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ముగిసింది.జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఎం.హరి నారాయణన్ తనదైనశైలితో వ్యవహరిస్తూనే రిటనింగ్ అధికారులను జిల్లా అధికారులను సమన్వయం చేసుకని ఈ ఎన్నికల ఘట్టాన్ని పూర్తి చేశారు.

**కలెక్టర్ ది గ్రేట్........** ఈ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి యం.హరినారాయణన్ అన్ని తానై వ్యవహరించడం విశేషం.జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి జిల్లాలో ఎన్నికలు సజీవుగా శాంతియుతంగా నిబంధన మేరకు జరిగేలా చర్యలు తీసుకున్నారు.ఎన్నికల సిబ్బంది నియామకం నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మొత్తం ప్రక్రియను సజావుగా జరిగేలా తానే దగ్గరుండి పరిశీలించారు.ఓట్ల లెక్కింపు ప్రతిష్టమైన ఏర్పాట్లు చేసి జిల్లా యంత్రాంగం అందరి ప్రశంసలుపొంది పార్కింగ్ విషయంలోనూ అక్కడి నుండి సిబ్బందిని ఏజెంట్లను మీడియాతో కౌంటింగ్ కేంద్రాలకు తీసుకురావడంలోనూ సెల్ఫోను తదితరుల భద్రపరచడంలోనూ, అందరికీ ఆహారం,నీరు తదితరులు అందించడంలోనూ ఎక్కడికి అక్కడ కౌంటర్లు ఏర్పాటు చేసి తాగునీరు తదితర మౌలిక వసతులను కల్పించడంతోపాటు అవసరమైతే వైద్య సేవలు సిద్ధంగా ఉంచుతూ యంత్రాంగం ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం గమనార్హం.జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్లు నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ఎక్కువ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

**పోలింగ్ ప్రక్రియ నిర్వహణ ప్రతిష్టంగా........** ఎన్నికల కమిషన్ నిబంధనలను పక్కాగా అమలు అయ్యేలా ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 85సంవత్సరాలు పైబడిన దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ నిర్వహించిన జిల్లా యంత్రాంగం తర్వాత ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నినర్వహించడం జరిగింది. హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.హౌస్ ఓటింగ్ దరఖాస్తు చేసుకున్న 1624మంది ఇండ్ల వద్దనే తమ ఓటుహక్కును నియోజకవర్గం ఎన్నికల విధుల్లో ఉన్న 24047మంది ఉద్యోగులు,255మంది ఎస్టీషియల్ సర్వీస్ ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించడం జరిగింది.చివరగా ప్రధానమైన పోలింగ్ ప్రక్రియ ఈ నెల 13న నిర్వహించింది.జిల్లా వ్యాప్తంగా 2470పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసిన జిల్లా యంత్రాంగం పోలింగ్ నిర్వహనకు 20వేలమంది సిబ్బంది నిర్మించడం జరిగింది.వీరికి అవసరమైన శిక్షణ ఇవ్వడంతోపాటు ఎన్నికలు సజావుగా నిబంధన మేరకు జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేసింది పోలింగ్ మొదలైన సమయం కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించగా వాటిని సరిచేసి ఓటింగ్ మొదలయ్యేలా చర్యలు తీసుకోవడం జరిగింది.పోలింగ్ బూత్‌లో ఉన్న ఓటర్ల అందరికీ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంది.హోమ్ బాటింగ్ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రత్యక్ష ఓటింగ్ మొత్తం 80శాతానికి పైగా జిల్లాలో పోలింగ్ జరగడం గమనార్హం.గత ఎన్నికలతో పోలిస్తే ఇది ఎక్కువ కావడం గమనార్హం.

## కిటకిటలాడిన నారాయణ నివాసం



**నెల్లూరు, జూన్ 5, ప్రభాతవార్త – వైద్యం** సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా డాక్టర్ పొంగూరు నారాయణ భారీ విజయాన్ని సాధించిన తరుణంలో, నారాయణకి శుభాకాంక్షలు తెలిపేందుకు, గురువారం నెల్లూరులోని ఆయన నివాసానికి పెద్ద సంఖ్యలో టిడిపి, బిజేపి, జనసేన నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. టిడిపి ముఖ్యనేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి శాలువాలు, పూలమాలలు, భారీగజమాలలు, బొకేలు, జ్ఞాపికలు, స్వీట్స్ అందజేసి శుభా కాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. తన విజయానికి కృషి చేసిన వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలియజేసారు. అభిమానుల తాకిడితో నారాయణ నివాసం జనసంద్రమైంది.

## చంద్రబాబును సన్మానించిన పనబాక దంపతులు



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం** : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని టిడిపి నాయకులందరూ చంద్రబాబుని అలాగే నారా లోకేష్‌ని కలిసేందుకు విజయవాడలోని ఉండవల్లిలో ఉన్న వారి నివాసంలో క్యూలు కడుతున్నారు. ఈ తరుణంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ దంపతులు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లను శాలువాలు కప్పి సన్మానించారు.

## కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో భేటీ అయిన నారాయణ



నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త – వైద్యం నగరంలోని చిన్నపిల్లల పార్క్ సమీపంలో ఉన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి గురువారం మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే పొంగూరు నారాయణ వెళ్లి శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీనివాసరెడ్డితో నారాయణ భేటి అయ్యారు. ఈ సందర్భంగా పొంగూరు మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీని తీసుకొచ్చామని మాజీ మంత్రి, నెల్లూరు సిటి ఎమ్మెల్యే పొంగూరు నారాయణ అన్నారు. గురువారం మధ్యాహ్నం బాలాజీ నగర్‌లో ఉన్న టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు నివాసానికి ఆయన వెళ్లారు. కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, సిటీ నియోజకవర్గంలో భారీ మెజారిటీ వచ్చేందుకు ఎంతో కష్టపడ్డారని, ఐదేళ్లపాటు కార్యకర్తలని కాపాడారని నారాయణ అభినందించారు. అనంతరం అరగంట పాటు నెల్లూరు నగర నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెల్లూరు నగర రూపురేఖలు మారుద్దామని పొంగూరు నారాయణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ తమవైపే ఉన్నారని ఫలితాలు స్పష్టం చేశాయని, ఈ ఫలితాలు వల్ల దేశం మొత్తం మన వైపే చూసిందన్నారు. అందరం ఐక్యంగా ఉంటూ నెల్లూరు జిల్లాని అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. కార్యకర్తల సంక్షేమం నిధిపై కూడా వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల ఏజీఎం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# వేమిరెడ్డికి కేంద్ర మంత్రి పదవి కట్టబెట్టాలి



కావలి, జూన్ 6 ప్రభాతవార్త సేవాతత్పరుడు, ప్రజాసేవకులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కేంద్ర మంత్రి పదవిని కట్టబెట్టాలని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకున్నారన్నారు. ప్రజలకు దగ్గరగా వుంటూ సేవ చేయాలన్న తపనతో టిడిపి ఎంపి అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారన్నారు. ఇటువంటి దానగుణశీలి, సేవాతత్పరుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కేంద్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించి మంత్రి పదవి ఇస్తే నెల్లూరు జిల్లాతో పాటు రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని వంటేరు తెలిపారు. ప్రజాసేవ చేసేందుకే వేమిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రాజకీయాల్లో రాకముందు విపిఆర్ ట్రస్ట్ ద్వారా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంతో పాటు జిల్లాలో అనేక ప్రాంతాలలో తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేసి మంచినీరు అందిస్తున్నారన్నారు. పేద విద్యార్థుల కోసం పాఠశాలలను నిర్మించి అన్ని వసతులతో కూడిన ఉన్నత విద్యను వేమిరెడ్డి అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా వినూత్న రీతిలో దైవ కార్యక్రమాలు నిర్వహించి భూరి విరాళాలు అందజేసి దాతగా మన్ననలు పొందారని తెలిపారు. అటువంటి మంచి వ్యక్తికి కేంద్రంలో మంత్రి పదవి లభిస్తే జిల్లాతో పాటు రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చెందే అవకాశాలు వున్నాయన్నారు. వేమిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి కోరారు.

**వేమిరెడ్డి విజయానికి కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు వంటేరు అభినందనలు...**

ఇటీవల జరిగిన ఎన్నికలలో టిడిపి నెల్లూరు ఎంపిగా పోటీ చేసిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు అభినందనలు తెలిపారు. మంచి మెజార్టీ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2019లో జరిగిన ఎన్నికలలో జలదంకి మండలం నుండి వైసిపికి 9 వేల పైచిలుకు మెజార్టీ వచ్చిందన్నారు. 2024లో జరిగిన ఈ ఎన్నికలలో మెజార్టీ దాదాపుగా తగ్గించడానికి కృషి చేసిన మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి బావుటాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**నెల్లూరు టౌన్, జూన్ 6, ప్రభాతవార్త :** ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేనసుజన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విరివిగా మొక్కలు నాటారు. ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంతో పాటు బాల సదనం, శిశు గృహ, మహిళా ప్రాంగణం, అర్బన్ సీడీపీఓ కార్యాలయాల్లో మొక్కలను నాటినట్లు ప్రాజెక్టు డైరక్టర్ పేర్కొన్నారు. మొక్కలను నాటి వాటిని కాపాడితే అవి పెరిగి పెద్దవై జీవకోటికి ప్రాణవాయువు అందించి కాపాడుతుందని ప్రాజెక్టు డైరక్టర్ హేన సుజన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత అని, అందువల్ల ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వృక్షాలు వాతావరణంలోని కాలుష్యాన్ని హరింపచేసి అదే సమయంలో ప్రాణవాయువును ఇస్తుందని అన్నారు. వృక్షాలను నరక కూడదని, వాటి రక్షణ మన రక్షణ అని అన్నారు. వృక్షో రక్షిత రక్షిత అందువల్ల శుభ కార్యాల సందర్భంగా మొక్కలు నాటడం అలవర్చుకోవాలని సూచించారు. మన భూమి – మన భవిష్యత్ అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, పెరుగుతున్న పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల అవగాహన కల్పించారు. వాతావరణ మార్పు, అటవీ నిర్మూలన, జీవవైవిధ్య నష్టం, కాలుష్యం వంటి ప్రధాన సమస్యగా మారుతున్న పర్యావరణాన్ని పరిరక్షించాలని పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి, మన పర్యావరణ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు తెలిపేందుకు అవగాహన ఎంతో అవసరం అన్నారు. వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు, మొక్కలు నాటడం లాంటివి చేపట్టి పర్యావరణం గురించి అందరిలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ అనురాధ, షేక్ షహనాజ్, సునీత, సమత ఐసీడీఎస్ పీడీ, ఐసీపీఎస్, బాలసదనం, శిశు గృహ కార్యాలయాల సిబ్బంది, బాల బాలికలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**బుచ్చి జూన్ 6ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం లోని సాయి బాబా మందిరంలో లయ న్స్ క్లబ్ ప్రెసిడెంట్ పైడారవి నేతృత్వంలో మెగా కంటి వైద్యశిబిరం వాసన్ ఐకేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా సెక్రటరీ తన్నీరు సుధాకర్, ట్రెజరర్ బి.వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ దర్శిబాలు మాట్లాడుతు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాసన్ ఐకేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందని చెప్పారు. కామాక్షి మెడికల్స్, సాయిరేఖ మెడికల్స్, కీర్తి మెడికల్స్ వారు మెడిసెన్స్ అందచేయడం జరిగిందని చెప్పారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరునుండి అతిధులుగా వచ్చిన సురేంద్రబాబు, సునీల్‌బాబు, అనీ ల్‌కి వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నెల్లూరు నుండి వచ్చిన అతిధులు మాట్లాడుతు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. వాసన్ ఐకేర్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్యశిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మెంబర్లు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణులు



**కందుకూరు, జూన్ 6, ప్రభాతవార్త :** కందుకూరు శాసనసభ్యునిగా ఘనవిజయం సాదించిన ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు బ్రాహ్మణులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ దైవంతో సమానమైన బ్రాహ్మణులు తనని ఘనంగా సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ రిటైర్డ్ డిఇఇ మంచిరాజు మురళీమోహన్, ఆర్.వెంకటేశ్వర్లు, శ్రీ రామగిరి శ్రీరామమూర్తి, చలంచర్ల సుబ్బారావు, రమణమూర్తి, ఎవి రావు, ఆర్‌వి. రాధా కృష్ణమాచార్యులు, నందనవనం రామసుబ్బారావు, విప్పగుంట నాగరాజారావు, పిన్నంరాజు ప్రభాకరరావు, నాగేశ్వరరావు, శేషగిరిరావు, సురేష్, నాగరాజు, గౌరీశంకర్, సాయిరాం తదితర బ్రాహ్మణ ప్రముఖులు ఉన్నారు.

## ఎస్ఈఐఎల్ ఎనర్జీలో ప్రపంచస్థాయి అగ్నిమాపక వ్యవస్థ



**ముత్తుకూరు, జూన్6, ప్రభాతవార్త :** భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ గురువారం జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాల ముగింపు వేడుకను ఘనంగా నిర్వహించింది. ఏప్రిల్ 14 నుండి 29వతేదీ వరకు నేషనల్ ఫైర్ సర్వీస్ పక్షోత్సవాలు జరుపుకుంది. ఈ సందర్భంగా ఉద్యోగులు, సహచరులకు వివిధ ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు, పోటీలను నిర్వహించింది. వేడుక సందర్భంగా ఎస్ఈఐఎల్ అగ్నిమాపక దళం వివిధ అగ్నిమాపక మాక్స్ డ్రిల్స్‌తో దాని సంసిద్ధతను ప్రదర్శించింది. కంపెనీ, ఉద్యోగులతోపాటు సమాజానికి అగ్నిమాపక భద్రత కల్పించడంలో తన నిబద్ధతను ప్రదర్శించింది. కంపెనీ సీఈఓ రాఘవ్ త్రివేది తన అగ్నిమాపక దళం అంకితభావం, సమాజానికి సేవ చేయడంలో వారిని బద్ధతను మెచ్చుకున్నారు. పక్షంలో నిర్వహించిన వివిధ ఫైర్ సేఫ్టీ అవగాహన పోటీలలో విజేతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన అతిధి, కంపెనీ ఓఅండ్‌ఎమ్ హెడ్ సునీల్ గుప్తా మాట్లాడుతూ ప్రపంచస్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని చెప్పారు. గత ఏడాది 100 కంటే ఎక్కువ వైద్య, అగ్నిమాపక అత్యవసర పరిస్థితుల్లో సమీప గ్రామాల్లోని ప్రజల అమూల్యమైన ప్రాణాలను, విలువైన ఆస్తులను రక్షించడంలో ఎస్ఈఐఎల్ అగ్నిమాపక దళం పాత్రను కొనియాడారు. వివిధ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురైన షిఫ్ట్ ఆపరేటర్



**ఉలవపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల పరిధిలోని కరేడు- అలగాయపాలెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న కరేడుకి చెందిన శరణ్య అనే యువకునికి విద్యుత్ షాక తో తీవ్రంగా గాయపడ్డాడు. తాను షిఫ్ట్ ఆపరేటర్ గా ఉంటే బలవంతంగా ప్రైవేటు పనికి ఉన్నతాధికా రులు పంపారని అన్నారు. ఒంగోలు రిమ్స్‌లో శరణ్య చికిత్స పొందుతున్నాడు. అధికారుల తీరుపై కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు.

## కోవూరు మండలంలోనే అత్యధిక మెజార్టీ



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు మండలంలో తొలిసారిగా తెలుగుదేశం పార్టీ 12245 ఓట్ల ఆధిక్యాన్ని సాధించి వైసీపీపై విజయం సాధించింది. కోవూరు మండలంలోని పాటూరులో ప్రారంభమై మోడేగుంట గ్రామం వరకు ఉన్న 78 పోలింగ్ కేంద్రాల్లో ప్రతి బూత్‌లో కూడా భారీ ఆధిక్యం సాధించింది. ప్రతి కేంద్రంలో కూడా 100 నుంచి 300 వరకు ఆధిక్యం సాధిస్తూ మండలంలోని అన్ని గ్రామాల్లో సంపూర్ణ ఆధిక్యతను సాధించింది. ప్రధానంగా కోవూరు మండలంలోని టీడీపీ , జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయడంతో ఇంత మెజార్టీ సాధించేందుకు అవకాశం ఏర్పడింది. కోవూరు నియోజకవర్గాన్ని తమ కంచుకోటగా భావించిన ప్రసన్నకుమార్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రశాంతిరెడ్డి చుక్కలు చూపించడమే కాకుండా తొలిసారిగా భారీ మెజార్టీని నెలకొల్పి కోవూరు మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరలా రికార్డు సృష్టించింది. ప్రధానంగా ఈ మండలంలోని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు అన్ని గ్రామాల్లోని ప్రజలను , నాయకులను సమన్వయం చేసుకుని ముందుకు సాగడం కూడా టీడీపీకి కలిసి వచ్చింది. 2019లో జరిగిన ఎన్నికల్లో కోవూరు మండలం వైసీపీకి 7 వేలకు పైగా మెజార్టీ అందించింది. ప్రస్తుతం ఈ మెజార్టీని ఢీకొని నియోజకవర్గంలోనే కోవూరు మండలం అత్యధిక మెజార్టీని సాధించింది. ఈ తర్వాత బుచ్చి మండలంకు సంబంధించిన 11887 ఓట్లు మెజార్టీ రాగా.. ఇందుకూరుపేట మండలం 10821 ఓట్లు మెజార్టీ సాధించింది. తర్వాత స్థానంలో విడవలూరు మండలం 9051, కొడవలూరు మండలం 8713 ఓట్లు మెజార్టీని సాధించి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని రుజువు చేశారు. కేవలం 40 రోజుల ముందే టీడీపీలోకి వచ్చిన ప్రశాంతిరెడ్డి ఇంత భారీ ఆధిక్యంతో ఘన విజయం సాధించడంతో రాజకీయ విశ్లేషకులే ఆశ్చర్యపోతున్నారు. ప్రధానంగా నియోజకవర్గంలోని మహిళా ఓటర్లు పెద్దఎత్తున ప్రశాంతిరెడ్డికి మద్దతు ఇవ్వడమే కాకుండా తొలిసారిగా అసెంబ్లీకి పంపేందుకు మహిళామణులే కృషి చేశారని టీడీపీ సీనియర్ నాయకులు భావిస్తున్నారు. గతంలో ఎప్పుడూ కూడా కోవూరు మండలంలో ఇంత పెద్దఎత్తున మెజార్టీ రాలేదని, ఇది ఒక రికార్డు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతుల ముగింపు వేడుకలు



**ఉలవపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో జరిగే వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులకు ముగింపు వేడుకలు గురువారం జరిగాయి. 20 రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా తరగతులకు రోజుకు 40 మంది విద్యార్థులకు తగ్గకుండా గ్రంధాలయ సేవలను ఉపయోగించుకున్నారని గ్రందపాలకుడు తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులకు ఆటలు కూడా ఎంతో అవసరమని, పిల్లలు ఈ వేసవి శిక్షణాతరగతుల్లో ప్రతి రోజు గ్రంధాలయంలో జరిగిన వివిధ రకాల ఆటల ద్వారా పిల్లల కోరిక తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి రోజు జరిగిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు సుమారు 300 బహుమతులు మొదటి విడతగా స్వర్గీయ దేవరపల్లి వెంకట కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె కోటిరెడ్డి సుచరితారెడ్డి బహుమతులు అందించారు. రెండో విడతగా అందించిన సుమారు 160 బహుమతులు స్వర్గీయ చింతం కోటారెడ్డి జ్ఞాపకార్థం వారిమనువడు చింతం నిశాంత్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వర్గీయ పువ్వాడి వెంకట సుబ్బయ్య అన్నపూర్ణమ్మ కుమారులు మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఇన్ని రోజులు నాకు సహకరించిన దాతలకు, ప్రతి రోజు ఎక్కువ మంది పిల్లలను గ్రంధాలయానికి పంపిన వారి వారి తల్లిదండ్రులకు గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కావలిలో అందర్ని ఆకర్షిస్తున్న టిడిపి సీనియర్ నేత బొట్లగుంట పసుపు బుల్లెట్



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త :** కావలి టిడిపి సీనియర్ నేత, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు, ముసునూరు టైగర్‌గా పేరుగడించిన బొట్లగుంట శ్రీహరినాయుడు నూతన పసుపు బుల్లెట్ వాహనం అందర్ని ఆకర్షిస్తోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, కావలి టిడిపి అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి ఊహించని రీతిలో భారీ మెజార్టీతో గెలుపొందడంతో బొట్లగుంట ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఈ సంబరాలలో భాగంగా కావలి ఎబియం సంస్థల అధినేత పాస్టర్ జి.డి.డి.దివాకర్ స్వీయ నిధులతో రూపొందించిన పసుపు బుల్లెట్ వాహనాన్ని బొట్లగుంట శ్రీహరినాయుడుకు గిఫ్ట్‌గా అందజేశారు. వారిద్దరి స్నేహానికి గుర్తుగా వున్న ఈ పసుపు బుల్లెట్ వాహనంతో బొట్లగుంట కావలిలో హల్‌చల్ చేస్తున్నారు. ప్రతి కార్యాలయానికి వెళ్లి పసుపు బుల్లెట్‌ను అక్కడ వుంచి అందరి చూపు దాని వైపు వుండేలా చేస్తున్నారు. కావలిలో పసుపు బుల్లెట్ పెద్ద ప్రచారంగా మారింది.

## దంచికొట్టిన వాన

**మనుబోలు, జూన్ 6, ప్రభాతవార్త :** మనుబోలులో గురువారం సాయంత్రం ఉన్నపలంగా వర్షం దంచికొట్టింది. ఈ ఏడాది ఎండా కాలం తరువాత భారీ వర్షం కురవడం ఇదే మొదటిసారి. నైరుతి రుతుపవనాలు కేరళను తాకగానే జూన్ నెల మొదటి వారంలో వర్షాలు కురవడం విశేషం. వాతావరణ శాఖ నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని చెప్పడంతో మరో నాలుగు రోజులు వర్షాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఈ భారీ వర్షంతో అగ్నిగోలంగా మారిన భూమి చల్లబడింది. సాయంత్రం కురిసిన వర్షానికి తోడు మెరుపులు పిడుగులు హడలెత్తించాయి. ఏకదాటిగా కురిసిన వర్షంతో పాడుగుంటలన్ని నిండుకున్నాయి. ఒక్కసారిగా వాతావరణం వర్షంతో చల్లబడిపోయింది. ఎండల సెగకు అల్లాడిన జనాలకు ఈ వర్షం భాగా ఊరటను ఇచ్చింది.

# నెల్లూరును తాకిన రుతుపవనాలు

## నగరంలో ఉరుములు, పిడుగులతో వర్షం. చల్లటి వాతావరణంలో నగరవాసులు













ఫోటోలు : నంద మాల్యాద్రి

## కొద్దిపాటి వర్షానికే అసౌకర్యంగా మారిన రోడ్డు



**బిట్రగుంట, జూన్ 6 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలోని బోగోలు నుండి తహశీల్దార్ కార్యాలయం వైపు వెళ్లే మార్గమధ్యంలో వున్న రోడ్డుపై కొద్దిపాటి వర్షానికే వర్షపు నీరు చేరుతుండటంతో ప్రజలకు, వాహనదారులకు తీవ్రంఅసౌకర్యంగా తయారైంది. ఈ రోడ్డు పక్కన డ్రైనేజి కాలువలు సరిగా లేకపోవడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేకుండా రోడ్డుపై నిల్వ వుండటంతో అవస్థలు తప్పడం లేదు. పలుమార్లు ప్రజలు విజ్ఞప్తి చేసినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొనింది. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యని పరిష్కరించాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆదరించి ఓట్లు వేసిన కావలి నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు



**కావలి రూరల్, జూన్ 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓట్లు వేసిన కావలి నియోజకవర్గ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్ధి పొదలకూరి కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ప్రజల మౌళిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి చేస్తూనే నా సొంత నిధులతో ప్రజలకు సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కావలి నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలిచిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు కావలి నియోజకవర్గంలో అభివృద్ధి లేక అవినీతి, దోపిడీలతో నిండిపోయింని కనీసం తాగునీరు, సాగునీరు లేక, గ్రామాలలో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావలి పట్టణ శివారు ప్రాంతాలలో ఇప్పటికి కూడా కనీస సౌకర్యాలు లేని దుస్థితి వుంది కనుక నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఈ సమస్యలు పరిష్కరించాలని పొదలకూరి కళ్యాణ్ కోరారు.

## ప్రపంచంలో సంపదలో కల్లా ఉత్తమమైన సంపద విద్యాబుద్ధులే

**కావలి రూరల్, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రపంచంలో సంపదలలో కల్లా ఉత్తమమైన సంపద విద్యాబుద్ధులేనని ప్రతి ఒక్కరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జమాతె ఇస్లామి హింద్ కావలి శాఖ బాధ్యులు మహబూబ్‌బాషా తెలిపారు. కావలి తుఫాన్‌నగర్‌లోని జమాతె కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోమహబూబ్‌బాషా మాట్లాడారు. జమాతె ఇస్లామి హింద్ కావలి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేది వరకు కావలి పట్టణంలోని పలు పాఠశాలలో విద్యా జాగృతి ఉద్యమ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవక్త మహ్మద్(స) జ్ఞానాన్ని ఆర్జించడం ప్రతి స్త్రీ, పురుషునిపైన విధిగా విధించబడిందని ఉపదేశించడం జరిగిందని తెలిపారు. దేశ అభివృద్ధి నూరు శాతం అక్షరాస్యతతోనే సాధ్యమన్నారు. నైతిక విలువలు కూడుకున్న విద్యతోనే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా బాలబాలికలు చదువుకోవాలన్నారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలు పేదరికం వల్ల రకరకాల పనులకు వెళ్లడం జరుగుతుందని చాలా మంది పిల్లలు డ్రాప్‌అవుట్స్ జరుగుతుందని తెలిపారు. ఇది చాలా బాధాకరమైన ప్రమాదకరమైన పరిస్థితి అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నందున కార్నర్ మీటింగ్, డోర్ టు డోర్ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతుందన్నారు. డ్రాప్ అవుట్స్ పిల్లలు వుంటే వారికి కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జమాతె ఇస్లామి హింద్ సభ్యులు, కార్యకర్తలు మహ్మద్ ముస్లిం, సయ్యద్ జిలాని, మహ్మద్ రఫి, షేక్ చాంద్‌బాషా, షేక్ అబీద్, ఖాదర్‌బాషా, షేక్ ఫయాజ్, మహిళా విభాగం బాధ్యులు మహ్మద్ ఫాతీమా, సభ్యులు, కార్యకర్తలు షేక్ నూర్జహాన్, షేక్ షాహినా, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నపళంగా ట్యాంకర్లు నిలిపివేసి మంచినీటి కొరతను సృష్టించిన వైసిపి కాంట్రాక్టర్లు !

**కావలి, జూన్ 6 ప్రభాతవార్త :** వైసిపి పార్టీకి ఓట్లు వేయలేదన్న అక్కసుతో ఒక్కసారిగా ఉన్నపళంగా వైసిపి కాంట్రాక్టర్లు తమ ఆధీనంలో వున్న తాగునీటి ట్యాంకర్లను గురువారం నిలిపివేశారు. పట్టణంలో 17 ట్యాంకర్లు తాగునీటి సరఫరాను కొనసాగిస్తున్నాయి. ఒక్కొక్క ట్యాంకర్ సగటున రోజుకు ఆరు ట్రిప్పులు తిప్పుతూ 8 ట్రిప్పులు రాసుకోవడం ఆనవాయితీగా మారింది. నీళ్ళ ట్యాంకర్లు అన్ని వైసిపి కాంట్రాక్టర్ల చేతిలోనే వున్నాయి. దీంతో వారు ఆడింది ఆటగా పాటగా ఈ వ్యవహారం మారింది. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా తమ సత్తా ఏదో చూపించి అధికారుల్ని, ప్రజల్ని భయపించాలన్న కుట్రతో తాగునీటి ట్యాంకర్లను ఉన్నపళంగా నిలిపివేశారు. తాగునీటి కోసం పట్టణంలోని పలు ప్రాంతాల ప్రజలు తల్లడిల్లిపోయారు. ఉన్న ట్యాంకర్లు అన్ని వైసిపి కాంట్రాక్టర్ల చేతిలో వుండటంతో అధికారులు సకాలంలో సరైన చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ట్యాంకర్ల నిర్వాహకులపై చర్యలు చేపట్టడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. ట్యాంకర్లు నిలిపివేసి ఈ నింద తెలుగుదేశం పార్టీపై మోపాలని ప్రయత్నించినట్లు ప్రచారం సాగుతోంది. ఇప్పటికైనా కావలి ఆర్డీవో, స్పెషలాఫీసర్ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌లు యుద్ధప్రాతిపదికన తాగునీటి సమస్యను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీధర్ రెడ్డిని అభినందించిన లోకేష్



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్ధిగా పోటీచేసి 35 వేల మెజారిటీతో గెలుపొందిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందించారు. గురువారం ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసంలో ఆయనని కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి కోటం రెడ్డి గిరిధర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌ని పూలమాలవేసి సన్మానించారు. అనంతరం లోకేష్‌కి విజయానికి గుర్తుగా కత్తిని బహుకరించారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ కోటంరెడ్డి సోదరులను అభినందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అద్భుత విజయం సాధించారని హ్యాట్రిక్ విజయం సాధించారని, హ్యాట్రిక్ విజయం సాధించినందుకు అభినందనలు తెలియజేసారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వారికి హామీ ఇచ్చారు.

## అమ్మవారిని దర్శించిన రవిచంద్ర



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** విజయవాడలోని ఇంద్రకీలాద్రి పై కొలువు తీరిన శ్రీ దుర్గా మల్లేశ్వర అమ్మవారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనమండలి సభ్యుడు బీద రవిచంద్ర యాదవ్, శాసన మండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, సత్యనారాయణ రాజు, రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షుడు జెడి శివప్రసాద్, మద్దిపట్ల సూర్యప్రకాష్ తదితరులు దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. రాష్ట్ర భవిష్యత్తు, తెలుగు ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ అమ్మవారికి వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రామనారాయణరెడ్డిని సన్మానించిన కంచి



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** తెలుగుదేశం పార్టీ నుండి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో గెలుపొందిన ఎమ్మెల్యేలను నారా ఫౌండేషన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు కంచి మల్లికార్జున్ రెడ్డి గురువారం ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారి నివాసాల్లో శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలని అందజేసి సన్మానించారు.

## కాకర్ల గెలుపులో కీలకంగా వరికుంటపాడు మండలం



**వరికుంటపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపులో వరికుంటపాడు మండలం కీలక పాత్రను పోషించింది. మండలంలో ఉన్న 39 పోలింగ్ కేంద్రాలలో సుమారు 28 బూత్‌ల్లో మెజారిటి ని సాధించి 3029 ఓట్ల అధిక్యతను ఓటర్లు అందజేశారు. వైకాపా అభ్యర్ధి మేకపాటి రాజగోపాల్ రెడ్డికి 11 బూత్‌ల్లో మెజారిటి మాత్రమే రాగా మిగిలిన అన్ని పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ హవానే కొనసాగింది. మండలంలోని గ్రామాల వారిగా టీడీపీ మెజారిటి సాధించిన వివరాలు తోటలచెరువుపల్లి -90 ఓట్లు, సాతువారిపల్లి -05 ఓట్లు, యర్రంరెడ్డిపల్లి -325 ఓట్లు, పాపన్నగారిపల్లి -182 ఓట్లు, గొల్లపల్లి - 68ఓట్లు, బ్రహ్మణపల్లె - 95 ఓట్లు, బీసీ కాలనీ -64ఓట్లు, పెద్దిరెడ్డిపల్లి -279ఓట్లు, పామూరుపల్లి -262 ఓట్లు, నార్తు కొండాయపాళెం (72) బూతులో -194 ఓట్లు, కృష్ణంరాజుపల్లి -209 ఓట్లు, వెంగమాంబపురం -38 ఓట్లు, వేంపాడు -56 ఓట్లు, బోగ్యంవారిపల్లి - 132 ఓట్లు, కాకొల్లువారిపల్లి - 415 ఓట్లు, రామాపురం -302 ఓట్లు, దక్కునూరు -11 ఓట్లు, తూర్పు రొంపిదొడ్ల - 60 ఓట్లు, రామాదేవులపాడు - 55 ఓట్లు, గణేశ్వరరాపురం - 116 ఓట్లు, నారసింహాపురం- 87 ఓట్లు, వరికుంటపాడు - 220 ఓట్లు, వరికుంటపాడు - 55 ఓట్లు కనియంపాడు-67 ఓట్లు, జడదేవి - 486 ఓట్లు, గువ్వాడి -266, కాంచెరువు - 82 ఓట్లు, ఇస్కపల్లి - 110 ఓట్లు మెజారిటీ ని తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీలు సాధించాయి. ఈ ఫలితాలు సాధించడంలో మండలంలో అన్ని వర్గాల ప్రజలను, నేతలను సమన్వయం చేయటంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు సఫలికృతం అయ్యారు. వైసీపీ పార్టీ కూడా తమ అనుకూలమైన గ్రామాల్లో పట్టు నిలుపుకుంది. అందులో నార్తు కొండాయపాలెం లో -90 ఓట్లు, తొడుగుపల్లి - 84, విరువూరు - 171, తిమ్మారెడ్డిపల్లి - 144, హుస్సేన్‌నగర్ -166, అంద్రావారిపల్లి -56 ఓట్లు, తూర్పు చెన్నంపల్లి - 147 ఓట్లు, తూర్పు బోయమడుగుల - 168 ఓట్లు, నల్లబోతులవారిపల్లి - 40 ఓట్లు, జి.కొండారెడ్డిపల్లి -131, కొత్తపల్లి, నడిమూరు -105 ఓట్లు మెజారిటిని సాధించింది. మండలంలో మొత్తం మీద 3029 ఓట్లు మెజారిటీ ని తెలుగుదేశం పార్టీ సాధించిందంటే తెలుగుదేశం పార్టీ నాయకులు మిత్రపక్ష పార్టీలైన జనసేనా మండల అధ్యక్షుడు రసూల్ పఠాన్ సైతం తమ శాయశక్తుల కష్టించి కాకర్ల సురేష్ గెలుపుకు నాంది పలికారు అనడంలో సందేహం లేదు.

## ఆటో బోల్తా ...ఇద్దరికి గాయాలు



**వరికుంటపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** వేగంగా వెళ్తు మలుపు తిప్పుతుండగా ఆటో బోల్తా పడిన ఘటన మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామానికి చెందిన సోమవరపు నాగూర్ తన ఆటోలో వరికుంటపాడు నుండి తన గ్రామానికి వెళ్తుండగా బస్‌స్టాండ్ సెంటర్ లో మలుపు తిప్పుతుండగా ఒక్కసారిగా ఆటో ఓ ప్రక్క పైకి లేవగా అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోను నడుపుతున్న నాగూర్ కి మెడ వద్ద గాయాలు కాగా, ఆటోలో ప్రయాణిస్తున్న అదే గ్రామానికి చెందిన నుస్సుం మస్తాన్ వలి కి కూడ స్వల్ప గాయాలైయ్యాయి. గాయపడిన ఇద్దరిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాధమిక చికిత్స అనంతరం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## ఎన్‌డిఎ సంబరాలు నరకాసుర పాలన అంతమైందన్న నేతలు



**జలదంకి, జూన్6, ప్రభాతవార్తః** సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి విజయదుందుబి మ్రోగించిన అనంతరం తొలిసారిగ జలదంకిలో నేతలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. కాకర్ల సురేష్ చారిటబుల్‌ట్రస్ట్ ఆద్వర్యంలో చేపట్టిన కార్యక్రమం ట్రస్ట్ భాద్యుడు గంటా అశోక్, జన సేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య ఆద్వర్యంలో జరిగింది. మండల నలుమూలలనుంచి తరలివచ్చిన నాయకులు, కార్య కర్తలు, అభిమానులతో స్థానిక పార్టీ కార్యాలయం కిటకిటలాడింది. కార్యాలయ ముందుబాగం బాణాసంచా పేళుళ్ళుతో దద్దరిల్లింది. సిఎం చంద్రబాబునాయుడు జిందాబాద్, కాకర్ల సురేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. బారీ కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఒకరికొ కరు విశెష్ తెలుపుకున్నారు. ఈసందర్భంగ వారి మోముల్లో ఆనందం తాండవించింది. ఎన్నికలు జరిగిన విదానం కార్యకర్తలు నాయకులు చంద్ర బాబునాయుడు సిఎం కావాలన్న తపనతో శ్రమించిన తీరు పంచాయతీలలో ఏఏవర్గాలవారు మద్దతు పలికారు, ఉదయగిరి నియోజకవర్గంలోని మండలాలలో పార్టీకి వచ్చిన మెజారిటి, వైసిపికి కంచుకోటైన జలదంకి మండలాన్ని ఏవిదంగ బద్దలుకొట్టింది తదితరాలను నెమరువేసుకున్నారు అనంతరం నేతలు విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి కసిగ మాట్లాడారు. వైసిపి రాక్షసపానకు చమరగీతం పాడామని ఇకనుంచి చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగ, సుఖ, సంతోషాలతో ఓలలాడుతుందని అన్నారు. కరకట్టమీద నిర్మించిన ప్రజావేదికను కూల్చివేతతో ప్రారంభమైన క్రూరుడు జగన్‌పాలన ఎన్నో అరాచకాలు అలజడులు, దాడులు దమనకాండతో నిర్విఘ్నంగ కోనసాగిందని దీనిని తట్టుకోలేని ప్రజలు ఎపుడెపుడా అని ఎదురుచూశారని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఎపుడైతే వెలువడింతో అప్పటినుంచి ఎన్నికల వరకు గుమ్మనంగ వున్న జనం ఓటుఅనే వజ్రాయుదంతో కుల్లబొడిచి కసినంతా తీర్చుకున్నారని వెల్లడించారు. ఇక ఫలితాల మొదటిగంటనుంచే కూటమి అభ్యర్దుల మెజారిటి జోరుచివరివరకు సునామిని తలపించిందన్నారు. కనీసం జగన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదాకూడా దక్కనీయకుండ అదఃపాతాళానికి తొక్కివేసినవిదం చరిత్రపుటల్లో నిలవడం ఖాయమని అన్నారు. ఇకనుంచి ఆపార్టీకి ఏఎన్నికల్లో కూడా ఎలాంటి అవకాశం ఇవ్వకుండ మనమందరం అప్రమత్తంగఇదే ఐకమత్యంతో ముందుకుసాగాలని హర్షద్వానాలమద్య పిలుపునివ్వడం విశేషం. ఈకార్యక్రమంలో నేతలు చిత్తాబత్తిన మాస్తాన్‌రెడ్డి, కూరపాటి మాలకొండారెడ్డి, నక్కా మాధవరావు, పచ్చా పెంచలనాయుడు, తిరుమలరెడ్డి, రామకృష్ణారెడ్డి, స్వర్ణా కొండపనాయుడు, గోసు మాల్యాద్రి, విద్యావేత్త నిమ్మకాయల మురళి, కోర్సిపాటి మాధవరెడ్డి, తోట మాదవ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి ఇజ్ఞాన శిభిరం



**జలదంకి, జూన్6, ప్రభాతవార్తః** జిల్లా గ్రందాలయసంస్థ ఆద్వర్యంలో జలదంకి శాఖ గ్రందాలయంలో నెలరోజులుగ నిర్వహిస్తున్న వేసవి విజ్ఞా నశిభిరం గురువారంతో ముగిశాయి. ఈసందర్భంగ పిల్లలకు పుస్తకపఠనం, కదలు చెప్పించడం, చదవడం, పుస్తకసమీక్ష, చిత్రలేఖనం, పేపర్‌ఆర్ట్ యోగ, డాన్స్ వంటివాటిలో గ్రంధ భాండాగారి యం విజయలక్ష్మి మెళుకవలు శిక్షణనిచ్చారు. ఈసమ్మర్ క్యాంపును తమ పిల్లలు ఎంతో ఉత్సాహంతో సద్వినియోగం చేసుకున్నారని పిల్లల తల్లిదండ్రులు ఈసందర్భంగ ఆనందం వ్యక్తంచేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరింతగ చేపట్టి చిన్నారులకు చదువలపట్ల ఆశక్తిని కలిగించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుకున్నారు. క్యాంపులో పిల్లలు చూపిన అంకితభావం తమనుఎంతగానో ముగ్దలను చేసిందని శిక్షకురాలు అనందం వ్యక్తంచేసింది.

## ప్రతి గురువారం మజ్జిగ చలివేంద్రం



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి షిరిడీ సాయిబాబా మందిరం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ప్రతి గురువారం మజ్జిగ అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పచ్చిపాల సాయిశంకర్‌రెడ్డి సేవా ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. ప్రతి రోజూ చల్లటి మంచినీరుతో పాటు ప్రతి గురువారం దాహార్తులకు మజ్జిగ అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## చేనేతల సమిష్టి కృషితో అత్యధిక మెజార్టీ



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో అత్యధికంగా గల చేనేత గ్రామాల ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటారనే ఉద్దేశంతోనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజయానికి దోహదం చేశారని రాష్ట్ర చేనేత నేత కేవీ శేషయ్య అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న కార్మికులకు ఈ ప్రభుత్వంలో మరింత మెరుగైన ఉపాధి, పనికి తగ్గ గౌరవ వేతనం లభిస్తుందని ఆశాభావంలో ఉన్నారన్నారు. ముఖ్యంగా చేనేత రంగంలో వస్తున్న నూతన టెక్నాలజీకి అనుగుణంగా నియోజకవర్గంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి చేనేతల అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రశాంతిరెడ్డిని కోరారు. ఆమె నాయకత్వంలో చేనేతలకు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో మెరుగైన న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే సామాజిక సేవలో తరిస్తున్న వేమిరెడ్డి దంపతులు ఈ ఎన్నికల్లో ఇంత భారీ మెజార్టీతో గెలుపొందడం కోవూరు ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టంగా తాము భావిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని 32 గ్రామాల్లో ఉన్న 25 వేలకు పైగా జనాభా కలిగిన చేనేతలు ఒక్కతాటిపై వచ్చి ఈ ఎన్నికల్లో వేమిరెడ్డి దంపతుల విజయానికి కృషి చేయడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ టీడీపీ చేనేత నేతలు సీహెచ్ పెంచలయ్య, బి. మల్లికార్జున, జి. వెంకయ్య, మండల బీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ, శ్రీనివాసులు, పురుషోత్తం, రమణయ్య, హేమంత్ కుమార్, ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## పడుగుపాడులో కుక్కలకు వ్యాక్సినేషన్



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం కోవూరు ఈవోపీఆర్డీ నాగూర్‌వలి పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో కుక్కలకు వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని యుద్ద ప్రాతిపదికన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని ప్రాంతాల్లో కూడా వేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక దశ నుంచి యోగాసనాలపై దృష్టి పెట్టాలి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి యోగాసనాలపై దృష్టి పెట్టడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయని యోగా మాస్టర్ టి.. ప్రసూన తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు యోగాసనాలు, వాటి వలన ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి రావడమే కాకుండా వారి మేదస్సు మరింత పదును పడుతుందన్నారు. ఈ సందర్భంగా యోగాసనాలు ఏ విధంగా వేయాలో వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి వై. సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయుడు రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బుచ్చిలో టిడిపి నేతల సంబరాలు



**బుచ్చి జూన్ 6ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ఘన విజయం సాదించడం, కోవూరు నియోజ కర్గంలో వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి అద్భుతమైన విజయం సాదించ`డంతో బుచ్చిరెడిపాళెం వింజం మహేష ̄నాయుడు, వింజం నవీన్ ఆద్వర్యంలో పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. కేకున్ కట్ చేసి టిడిపి సీనియర్ నాయకులు బత్తల హరికృష్ణాకు, అభిమా నులకు తినిపించారు. డిజె పాటలతో యువకులు ఆనందోత్సహంతో కేరింతలు కొట్టారు. పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. ఈ సందర్భంగా మహేష్‌నాయుడు మాట్లాడుతు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం, కేంద్రంలో ఎన్‌డిఎ అధికారంలోకి రావడం, జనసేన, బిజెపిల నేతృత్వంలో రానున్న రోజులలో రాష్ట్రం అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా, కోవూరు శాసనసభ్యురాలుగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నేతృత్వంలో కోవూరు నియోజకర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇమ్మడి శెట్టి సుబ్బారావు, అత్తిపాటి శివ, ప్రభాకర్, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## గుడ్లూరు గ్రంధాలయంలో ముగిసిన వేసవి శిక్షణ



**గుడ్లూరు, జూన్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గుడ్లూరులో ఎర్రప్రగడ శాఖా గ్రంథాలయంలో గత నెల 15వ తేదీన ప్రారంభించి ఈనెల 6వ తేదీన వేసవి సెలవులు సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలతో పాటు నృత్యం, పుస్తక పఠనం తదితర కార్యక్రమాలు నిర్వహించి ఈనెల 6వ తేదీ అనగా గురువారం ముగిసినట్లు గ్రంధపాలకులు ఎల్.ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం వేసవి శిక్షణ తరగతులకు 16 మంది విద్యార్థులు హాజరయ్యారు. ముందుగా విద్యార్థులచే పుస్తక పఠనం కథలు చదివించుట రాయించుట ఆటలు పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు సూరపు రాజు ప్రసాద్‌తో పాటు టీవీ రమణ రాజు మరియు ఎం ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై గ్రంధాలయ విశిష్టతను, ఆవశ్యకతను గురించి వారు వివరించారు. అనంతరం ఈ శిక్షణ శిబిరానికి ఎంతో శ్రద్దవచ్చి అక్కడ జరుగు అన్ని కార్యక్రమాల్లో శ్రద్ధగా పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నృత్య ప్రదర్శనతో పాటు పాటలు, ఆటలు పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం అతిధులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించినట్లు గ్రంధపాలకుడు తెలిపారు. ముంగిపు సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు, మజ్జిగ అందజేశారు.

## చంద్రబాబును కలిసిన శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త :** మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడిగా గెలుపొందిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గురువారం విజయవాడ ఉండ వల్లిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్య క్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుని, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు ఆయన సోదరుడైన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చంద్రబాబుకి పూల బొక్కేని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ కొట్టడం ఎంతో సంతోషంగా ఉందని ఇదే ఉత్సాహంతో టిడిపి పార్టీ బలోపేతానికి ఇంకా కృషి చేయాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి సూచించారు. అనంతరం చంద్రబాబు నాయుడు, శ్రీధర్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు.

## శభాష్ అజీజ్ భాయ్



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** జిల్లాలో ఎంతో కష్టపడి పని చేశావు శభాష్ అజీజ్ బాయ్ అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ని కొనియాడారు. గురువారం విజయవాడ ఉండవల్లి లోని నారా లోకేష్ నివాసంలో ఆయనని మర్యాద పూర్వకంగా అబ్దుల్ అజీజ్ కలిశారు. ఈ సంద ర్భంగా లోకేష్కి పూలమాల వేసి పూల బొక్కేని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి పని చేస్తే కానీ జిల్లాలో పదికి పది స్థానాలు రావని, నీకష్టం వృధా పోదు అంటూ అబ్దుల్లా భుజం పెట్టి మెచ్చుకున్నారు. కష్టకాలంలో ఎన్నో ప్రయాసకు వచ్చి జిల్లాలోని నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పిం చడంలో నీవు చేసిన కృషి ఎంతో ఉందన్నారు. నీపై ఎన్నో వైసిపి నాయకులు అక్రమ కేసులు బనాయించిన రాక్షసులైన వైసిపి నాయకులకు ఎదుర్కొన్న నీ ధైర్యం అమోఘమని అంటూ లోకేష్, అజీజ్ని కొనియాడారు. పార్టీ కోసం ఎంతో కష్టపడిన నీకు తగిన ప్రాధాన్యతను కల్పిస్తానని లోకేష్ ఆయనకి హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను ఘనంగా సన్మానించిన పేరం సుధాకర్‌రెడ్డి



**వరికుంటపాడు, జూన్ 6, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీ సాధించి అఖండ విజయం సాధించిన సేవాతత్పరుడు కాకర్ల సురేష్ ను మండలంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్ళి ఉప్పొంగిన అభిమానాన్ని చాటిచెప్పుకుంటున్నారు. మండలంలోని గణేశ్వరాపురం గ్రామ నాయకుడు పేరం సుధాకర్‌రెడ్డి తన అనుచరులతో వెళ్ళి ఎమ్మెల్యే గా ఎన్నికైన కాకర్ల సురేష్ ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాకర్ల సురేష్ గెలుపు కోసం విశేషంగా కృషి చేసి తమ పంచాయతీ లో 228 ఓట్ల మెజారిటీ ని సాధించినట్లు పేరం సుధాకర్ రెడ్డి వివరించారు. ఈ సందర్భంగా పేరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ విప్లవాత్మకమైన మార్పుతో ఎన్‌డిఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారనీ, అలాగే ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ ను భారీ అధిక్యతతో గెలిపించి ఉదయగిరి అభివృద్ధికి బాటలు వేసారన్నారు. కాకర్ల సురేష్ నేతృత్వంతో ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నేతలు బొనముక్కల భాస్కర్ రెడ్డి, మేడగం వెంకటేశ్వర్లు రెడ్డి, ప్రదక్షణం రాజశేఖర్ , గంటా ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపిన రవిచంద్ర



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** నవ్యాంధ్రకు కాబోయే నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ శాసన మండల సభ్యుడు బీద రవిచంద్ర విజయవాడ ఉండవల్లిలోని చంద్రబాబు నాయుడు నివాసంలో గురువారం ఆయనకి ముం దస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి శాలువా కప్పి పూల బొక్కేని అందజేసి సన్మానించారు.

## కలువాయమ్మ ఆలయంలో అమావస్యపూజలు



కలువాయి జూన్ 6 ప్రభాతవార్త కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ ఆలయం నందు గురువారం అమావాస్య సందర్భంగా హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి మాసం అమావస్యనాడు దేవి మూల మంత్ర హోమాలను నిర్వహించే క్రమంలో మహాగణపతి, నవగ్రహా, మృత్యుంజయ, మూలమంత్ర హోమాలతోపాటు శ్రీరాజరాజేశ్వరీదేవి మూల మంత్ర హోమాలను నిర్వహించడం జరిగింది. భక్తులు పూర్ణాహుతిని హోమం నందు సమర్పించి దర్శించుకున్నారు. అనంతరం శ్రీకలువాయమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉభయకర్తలు భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు. జరిగిన కార్యక్రమానికి ఉభయకర్తలుగా కొలపర్తి సురేంద్రబాబు, సుబాషిణి దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యహారించారు. గ్రామ సుభిక్షం కోసం గ్రామంలో సర్వదోష సర్వరోగ నివారణార్ధం ప్రతి నెల అమావస్యనాడు దేవస్ధానం నందు దేవి మూలమంత్ర హోమాలను భక్తుల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు పూజార్లు పునగాని కలువాయమ్మ , నల్లిబోయిన పెంచలయ్య, సభ్యులు తెలిపారు.

## ప్రశాంతిరెడ్డిని కలిసిన శ్రీనివాసులు



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా ఘన విసయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కోవూరుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ , ధార్మికవేత్త దండి శ్రీనివాసులు వేమిరెడ్డి దంపతులను కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో అభినం దించారు. రానున్న రోజుల్లో కోవూరు నియో జకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా శ్రీనివాసులు వ్యాఖ్యానించారు.

## రామనారాయణరెడ్డిని అభినందించిన దినేష్‌రెడ్డి



**కోవూరు, జూన్ 6 ప్రభాతవార్త :** జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలో విజయం సాధించిన ఆనం రామ నారాయణరెడ్డిని గురువారం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రత్యేకంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ బీసీ నాయకులు కృష్ణచైతన్య, తదితరులు ఉన్నారు.

## సోమిరెడ్డి గెలుపు సర్వేపల్లి ప్రజలకు అంకితం



**ౄవెంకటాచలం జూన్ 6 ప్రభాతవార్త :** సర్వేపల్లిలో సోమిరెడ్డి గెలుపు సర్వేపల్లి నియోజక వర్గ ప్రజలకు అంకితంని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు. వెంకటాచలంలోని టిడిపి పార్టీ కార్యలయంలో విలేకర్లు సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు. అవనీతి అక్రమాలకు కేరాప్ అడ్రస్‌గా నిలిచిన ఐదు ఏళ్ల వైసిపి పాలనలో కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పోరాడి నిలిచారన్నారు. సోమిరెడ్డి విజయం కోసం కష్టపడి పనిచేసి ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంద న్నారు. ఎన్నికల సమయంలో వెంకటాచలం మండలంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త తన శక్తి వంచన లేకుండా పోరాడి సోమిరెడ్డి విజయానికి కృషి చేశారన్నారు.

## సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చల్లా బ్రదర్స్



**వింజమూరు, జూన్6, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, వింజమూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు మహబూబ్‌బాషాలు గురువారం సోమిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అఖండ విజయం సాధించిన సోమిరెడ్డి జిల్లా తెలుగుదేశంపార్టీకి నాయకులు, కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. 4దశాబ్దాలుగా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ గెలుపు ఓటమిలను పట్టించుకొనకుండా తెలుగుదేశంపార్టీ అభివృద్ధికి దోహదపడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న చంద్రమోహన్‌రెడ్డిని సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించడం ఆనందంగా ఉందన్నారు.

## పార్వతీదేవి అలంకారంలో వింజపరమేశ్వరి



**వింజమూరు, జూన్6, ప్రభాతవార్త :** వింజమూరు పట్టణానికి నైరుతీదిక్కున కొండపై వెలసియున్న శ్రీవింధ్యపరమేశ్వరి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం పార్వతీదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఉభయకర్తలు గండిపాళెం భక్తబ ృందం అమ్మవారికి పూజా సామాగ్రిని మంగళవాయిద్యాలతో, బాణాసంచా మోతల మధ్య ఉభయాన్ని ఆలయానికి చేర్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు సర్వాంగ సుందరంగా పార్వతీదేవి అలంకారంతో పల్లకీపై ఊరేగారు. భక్తులకు అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో కురుకుంట్ల శ్రీనివాసులు, పైడాల రామిరెడ్డి, యత్తపు శ్రీనివాసులురెడ్డి, పోరెడ్డి నాగిరెడ్డి, సూరా భాస్కర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్లేస్‌మెంట్స్‌లో 105 మంది ఎంపిక



**కావలి, జూన్ 6 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 105 మంది ఎంపికయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఎంపికలలో ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. రైనెక్స్ కంపెనీకి 60 మంది ఎంపికయ్యారు. ఆల్‌ట్రూయిస్ట్ కంపెనీకి 45 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి ఎంపికైన విద్యార్థుల్ని అభినందించి మాట్లాడారు. రైనెక్స్ కంపెనీలో ఉద్యోగం పొందిన వారికి వార్షిక వేతనం 5.2 లక్షలు వుంటుందన్నారు. ఆల్‌ట్రూయిస్ట్ కంపెనీకి ఎంపికైన వారికి వార్షిక వేతనం 2.2 లక్షలుగా వుంటుందన్నారు. ప్రతి ఏడాది తమ కళాశాలలోని విద్యార్థుల కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఈ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఇతర కళాశాలల విద్యార్థులకు కూడా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. చదువుతో పాటు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇక సర్వేపల్లి గడ్డ సోమిరెడ్డి అడ్డ

**మనుబోలు, జూన్ 6, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలుపుతో జోష్ నింపింది. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆ పార్టీలో నాయకులు, కార్యకర్తలు ఇక సర్వేపల్లి గడ్డ సోమిరెడ్డి అడ్డ అని ప్రకటించుకుంటున్నారు. చాలా ఏళ్లగా సోమిరెడ్డి గెలుపు కోసం ఉవ్విలూరారు. ఈ నియోజకవర్గం ఏర్పడిన తరువాత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గెలవడం ఇదే మొదటి సారి. రెండు సార్లు కాకాణి. ఒక సారి ఆదాల ప్రభాకర్‌రెడ్డి గెలిచి నియోజకవర్గంపై పట్టు సాధించారు. ఇప్పుడు సోమిరెడ్డికి మంచి అవకాశం లభించిందని చెప్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రెండు రోజుల నుండి సోమిరెడ్డి ప్లెక్సీలు, కటౌట్‌లు దర్శనమిస్తున్నాయి. కోదండరామపురంలో గురువారం సాయంత్రం భారీ ప్లెక్సీలు వెలిశాయి. అలాగే గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, మాజీ ఎంపీపీ చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాయపాటి కిరణ్, కలికి రమేష్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, కలికి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్, తహాశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, సచివాలయానికి వెళ్లి అధికారులను కలుసుకున్నారు. సోమిరెడ్డికి ప్రతిష్ఠాత్మకమైన దేగపూడి, బండేపల్లి కాలువ పనులు త్వరగా పూర్తవుతాయని రైతులు భావిస్తున్నారు.

## నారాయణను కలిసిన ఏపిఎన్‌జీజీఓస్



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడుకి ముందుగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ నెల్లూరు జిల్లాలో విజయం సాధించిన నెల్లూరు నగర శాసన సభ్యులు పొంగూరు నారాయణని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, ఆత్మకూరు శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, శుభాభివందనలు తెలియజేసారు. వారిని కలిసిన వారిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, ఏపిఎన్‌జీజీఓస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఏపీఎన్‌జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కరుణమ్మ, మదు, శ్రీధర్, కృష్ణకుమార్, గిరిధర్, పెంచలయ్య, మహిళా జిల్లా చైర్ పర్సన్ చిన్నమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణలత, నెల్లూరు నగర అధ్యక్షులు రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు సురేష్, జనార్ధన్ రావు, చెంచయ్య, పొదలకూరు తాలుక అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిరంజీవి, రాపూరు అధ్యక్షులు మల్లికార్జున, ఆత్మకూరు కార్యదర్శి చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి విజయం చారిత్రకం



**నెల్లూరు, జూన్ 6, ప్రభాతవార్త - వైద్యం :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జనసేన, బిజేపిల కూటమి విజయం ఓ చారిత్రాత్మకమని జనసేన పార్టీ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. గురువారం కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామ్ నారాయణ రెడ్డిలను నూనె వారిని కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ అవినీతిరహిత సమాజం ఏర్పాటు చేయడమే పవన్ కళ్యాణ్ ఆశ్రయం లక్ష్యమని తెలిపారు. కూటమితోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలనతో ప్రజలు విసుగిపోయారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై ప్రజారంజక పాలన సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కృష్ణా పెన్నా, రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర మహిళా నాయకురాలు నాగరత్నం, నాయకులు చిరంజీవి, యువత వేమూరిరవి, కారంపూడి కృష్ణారెడ్డి, గుర్రం కిషోర్, పవన్, శ్రీనాథ్, కవిత, ఆషిక్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లను అభినందించిన ఎపిఎన్‌జిఒ తాలూకా అధ్యక్షుడు



**వింజమూరు, జూన్6, ప్రభాతవార్త :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిగిరి, కొండాపురం, వింజమూరు మండలాల తాలూకా ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సంఘ అధ్యక్షుడు వెలుగోటి మధు కలిసి శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎపి ఎన్‌జిఒ సంఘం వినతులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. సురేష్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎపిఎన్‌జిఒ సంఘం సభ్యులు పూర్తిస్థాయిలో పోస్టల్ బ్యాలెట్‌ను టిడిపి గెలుపుకు అందజేసిన కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎపిఎన్‌జిఒ ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి తోపాటు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, జనసేన యువనాయకులు వెలుగోటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.